BHARATH SAMACHAR DIGITAL

6, నవంబర్ 2026, శుక్రవారం భారత్ సమాచార్

బుల్లెట్‌తో శబ్ద కాలుష్యం.. ఇద్దరిపై కేసు



భారత్ సమాచార్, యాదాద్రి భువనగిరి జిల్లా: బుల్లెట్ మోటార్‌సైకిల్‌తో అధిక శబ్దాలు చేస్తూ, అతివేగంగా రోడ్లపై ప్రయాణించి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఇద్దరిపై వలిగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ఉపయోగించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌ను స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో డిపాజిట్ చేశారు.

ఈ నెల 5న వలిగొండ పట్టణంలో ఇద్దరు వ్యక్తులు తమ మోటార్‌సైకిల్‌కు ఉన్న సైలెన్సర్‌ను తొలగించి అధిక శబ్దాలు చేస్తూ తిరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో స్థానిక ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా, ప్రజా శాంతికి భంగం కలిగించే పరిస్థితులు ఏర్పడ్డాయి.

అంతేకాకుండా ఇతరుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే విధంగా అతివేగంగా, నిర్లక్ష్యంగా బైక్ నడిపినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఇద్దరిపై కేసు నమోదు చేసి, ఘటనకు ఉపయోగించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిల్‌ను సీజ్ చేశారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం వాహనాన్ని న్యాయస్థానంలో డిపాజిట్ చేసినట్లు వలిగొండ SI శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా, ప్రజా శాంతికి విఘాతం కలిగించే విధంగా లేదా ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. □□□నదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

© 2026 Bharath Samachar